ChimataMusic.com

# చుక్కల తోటలో ఎక్కడున్నావో??

**చిత్రం: అలరి బుల్లోడు (1978)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: చక్రవర్తి**

---

**పల్లవి:**

చుక్కల తోటలో ఎక్కడున్నావో??
పక్కకు రావే మరుమల్లెపువ్వా!!

చక్కని జాబిలీ ఎక్కడుంటాను??
నీ పక్కనే చుక్కనై పలకరిస్తాను!!

**చరణం 1:**

నీలి నీలి నీ కురుల నీలాల మేఘాల..
విరిసింది మల్లిక.. నా రాగ మాలిక..
అల్లిబిల్లి నీ కౌగిట అల్లుకున్న నా మమత
కొసరింది కోరిక.. అనురాగ గీతిక!!

నీ మూగ చూపులలో.. చెలరేగే పిలుపులలో..
నీ పట్టువిడుపులలో..సుడిరేగే వలపులలో

కన్ను కన్ను కలవాలి.. కలిసి వెన్నెలై పోవాలి..

చీకటి వెన్నెల నీడలలో.. దాగుడుమూతలు ఆడాలి!!

చుక్కల తోటలో ఎక్కడున్నావో??
పక్కకు రావే మరుమల్లెపువ్వా!!

చక్కని జాబిలీ ఎక్కడుంటాను??
నీ పక్కనే చుక్కనై పలకరిస్తాను!!

<u>చరణం 2:</u>

ఆకలైన నాకు తెలుసు కౌగిలెంత తీయనిదో..
కౌగిలింతకే తెలుసు ఆకలెంత తీరనిదో..
వేచివున్న నాకు తెలుసు విరహమెంత తీయనిదో
కాచుకున్న నీకు తెలుసు కలయికెంత కమ్మనిదో..

ఈ పూల వానలలో తడిసిన నీ అందాలు..
ఆ ఆ.. ఈ పూట సొగసులలో కురిసిన మకరందాలు..

నీలో తీగలు మీటాలి.. నాలో రాగం పలకాలి..
లోకం మరచిన మైకంలో.. మనమే ఏకం కావాలి!!

చుక్కల తోటలో ఎక్కడున్నావో??
ఆహాహా.. పక్కకు రావే మరుమల్లెపువ్వా!!

చక్కని జాబిలీ ఎక్కడుంటాను??
ఆహాహా.. ఆహాహా.. నీ పక్కనే చుక్కనై పలకరిస్తాను!!